# 4వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరవేద్దాం

● చేగురి పుష్పమ్మకు ఎమ్మెల్యే శంకర్ మద్దతు





**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 05:** షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారంలో భాగంగా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన 4వ వార్డు అభ్యర్థి చేగురి పుష్పమ్మకు మద్దతుగా శాసనసభ సభ్యులు ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. వార్డులో ఇంటింటికీ తిరిగి ఓటర్లను కలుసుకుని కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.ప్రచారంలో మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పట్టణ అభివృద్ధికి పునాది పడిందన్నారు. కాలనీల్లో రోడ్లు, డ్రైనేజీలు, తాగునీటి సదుపాయాలు, స్ట్రీట్ లైట్లు, పారిశుధ్య పనులు వంటి మౌలిక వసతులను మెరుగుపరుస్తూ ప్రజలకు సేవ చేస్తున్నామని చెప్పారు. అభివృద్ధి చేసి ఓటు అడుగుతున్నామని, మాటలు కాదు పనులతోనే ప్రజల విశ్వాసం గెలుచుకున్నామని పేర్కొన్నారు.మాజీ ఎమ్మెల్యే ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ... రాజేందర్ రెడ్డి మంచి గుణవంతుడు, ఆలోచనాత్మక పరుడని, ఆయన మాతృమూర్తి చేగురి పుష్పమ్మను కాంగ్రెస్ పార్టీ తరపున బలపరిచామని తెలిపారు. ప్రజా సేవా దృక్పథంతో ముందుకు సాగుతున్న ఆమెకు అవకాశం ఇస్తే వార్డు అభివృద్ధి చెందుతుందని చెప్పారు.కాలనీ ప్రజల సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేసే నాయకత్వం కాంగ్రెస్ పార్టీకే ఉందని, 4వ వార్డులో కాంగ్రెస్ జెండా ఎగరవేయాలంటే చేగురి పుష్పమ్మను భారీ మెజార్టీతో గెలిపించాలని నాయకులు పిలుపునిచ్చారు. ప్రజలు స్పందిస్తూ తమ మద్దతుతో భారీ మెజార్టీతో గెలిపించుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.

# అందర్నీ ఆకర్షిస్తున్న బీఎస్పీ మేని పోస్టో... 17వ వార్డులో గంగపురి సుగుణ ముదిరాజ్ వినూత్న ప్రచారం

**భద్రత, సంక్షేమం, ఉపాధి.. ప్రతి ఇంటి కోసం ప్రత్యేక ప్రణాళిక**

**ఆదరించి ఆశీర్వదించండి....**

**ప్రగతిని పరుగులు పెట్టిస్తా..**

**బీఎస్పీ బలపరిచిన 17వ వార్డు గంగపురి సుగుణ స్పష్టం**






ఏనుగు గుర్తుకే మన ఓటు

**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 05:** షాద్‌నగర్ మున్సిపల్ ఎన్నికల ప్రచారం రోజురోజుకీ ఊపందుకుంటోంది. గెలుపే లక్ష్యంగా అన్ని పార్టీలు తమదైన వ్యూహాలతో ప్రజల ముందుకు వస్తుండగా... ప్రతి ఒక్కరినీ ఆలోచించేలా బహుజన సమాజ్ పార్టీ మేనిపోస్టు .. 17వ వార్డులో బహుజన సమాజ్ పార్టీ (బీఎస్పీ) బలపరిచిన అభ్యర్థి గంగపురి సుగుణ ముదిరాజ్ వినూత్న మేనిఫెస్టోతో ప్రత్యేకంగా నిలుస్తున్నారు. మేని పోస్టర్ రూపంలో వార్డు అభివృద్ధి ప్రణాళికలను ప్రజలకు నేరుగా అందిస్తూ ప్రచారం నిర్వహించడం ఆకర్షణగా మారింది.'వార్డు అభివృద్ధే మా లక్ష్యం' అన్న నినాదంతో గంగ పూరి సుగుణ ముదిరాజ్ ఇంటింటి ప్రచారం చేస్తూ ఓటర్ల మద్దతు కోరుతున్నారు. ప్రజల అవసరాలను దృష్టిలో పెట్టుకుని రూపొందించిన మేనిఫెస్టోలో పలు కీలక హామీలు పొందుపరిచారు.వార్డు భద్రత కోసం ప్రతి ముఖ్య ప్రాంతంలో సీసీ కెమెరాల ఏర్పాటు, ప్రతి గల్లీకి సమర్థవంతమైన డ్రైనేజీ వ్యవస్థ, పక్క వీధి విద్యుత్ దీపాలు,పటిష్టమైన సీసీ రోడ్ల నిర్మాణం చేపడతామని హామీ ఇస్తున్నారు. అంగన్వాడి కేంద్రాల అభివృద్ధి, మహిళా సమైక్య డ్వాక్రా భవనాల నిర్మాణం,దేవాలయాల ఆధునీకరణకు కృషి చేస్తామని తెలిపారు.అలాగే వృద్ధులు, వికలాంగులకు ఇంటి వద్దే పింఛన్ సదుపాయం కల్పించడంతో పాటు మహిళల సమగ్ర అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తామని చెప్పారు.విద్యావంతులైన యువతకు ఉపాధి అవకాశాల కోసం శిక్షణ తరగతులు, వార్డులో నూతన గ్రంథాలయం ఏర్పాటు వంటి అంశాలు మేనిఫెస్టోలో రూపొందించారు.ప్రజల సమస్యలే తమ అజెండా అని పేర్కొంటూ...ఆదరించి ఆశీర్వదిస్తే 17వ వార్డును ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దుతానని సుగుణ ముదిరాజ్ విశ్వాసం వ్యక్తం చేస్తున్నారు. మినీ మేనిఫెస్టోను చూసిన ప్రజలు సానుకూలంగా స్పందిస్తున్నారని పార్టీ నాయకులు చెబుతున్నారు. వినూత్న హామీలు, స్పష్టమైన ప్రణాళికలతో గంగపురి సుగుణ ముదిరాజ్ ప్రచారం 17వ వార్డులో ఏనుగు గుర్తుకు ఓటు వేసి అభివృద్ధికి తోడ్పాటు అందించాలని ఆమె ఓటర్లను కోరుతున్నారు. ఆమెకు మద్దతుగా రంగారెడ్డి జిల్లా బహుజన సమాజ్ పార్టీ జిల్లా అధ్యక్షుడు దొడ్డి శ్రీనివాస్ ప్రచారంలో పాల్గొని మద్దతు ప్రకటించారు. బహుజన సమాజ్ పార్టీతోనే బడుగు బలహీనవర్గాలకు న్యాయం లభిస్తుందని కాలనీ వాసులకు వివరిస్తున్నారు. ఓటు హక్కు గొప్ప ఆయుధ మని , దానిని సరైన సమర్థవంతమైన నేతలను ఎన్ను కున్నప్పుడే దానికి విలువ ఉంటుందని గుర్తు చేశారు. పొరపాటున తప్పటడుగులు వేసే 5 సంవత్సరాలు వృధా అవుతుందని , అభివృద్ధిలో వెనుకంజ పడతారని విజ్ఞతతో సమర్థవంతమైన మహిళ నాయకురాలు బీఎస్పీ బలపర్చిన అభ్యర్థి సుగుణను భారీ మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించారు. బహుజన సమాజ్ పార్టీ నేతలు తుప్పరి కుమార్ , కార్యకర్తలు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో నిర్భయంగా ఓటు వేయండి: డీసీపీ సిహెచ్ శిరీష

● షాద్‌నగర్ పట్టణంలో పోలీసుల ఫ్లాగ్ మార్చ్ నిర్వహణ



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 05:** మున్సిపల్ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు పోలీసు శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేపట్టిందని, ప్రజలు ఎలాంటి భయం లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని షాద్‌నగర్ డీసీపీ సిహెచ్ శిరీష సూచించారు. ఎన్నికల నేపథ్యంలో పట్టణంలో పోలీసుల ఆధ్వర్యంలో విస్తృతంగా ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు.డీసీపీ శిరీష నేతృత్వంలో సుమారు 200 మంది పోలీసు సిబ్బంది ఫరూక్‌నగర్, షాద్‌నగర్ పట్టణంలోని ప్రధాన రహదారు లు, కాలనీల్లో కవాతు నిర్వహిస్తూ ప్రజల్లో భరోసా కల్పించారు. శాంతి భద్రతల పరిరక్షణకే ఈ ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.... ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన లక్ష్యమని, ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఎవరికీ భయపడాల్సిన అవసరం లేదని, పోలీస్ శాఖ ఎల్లప్పుడూ ప్రజల అండగా ఉంటుందని పేర్కొన్నారు.శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.ప్రతి ఓటరు తమ ఓటు హక్కును నిర్భయంగా వినియోగించుకో వాలని, ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగేందుకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి చేశారు.ఏసీపీ లక్ష్మీనారాయణ, సీఐలు విజయకుమార్, చంద్రశేఖర్, నర్సయ్య, శ్రీనివాస్, నరహరి, వెంకటేశ్వర్లు, వివిధ మండలాల ఎస్సైలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజల మాటే తీర్పు... 7వ వార్డులో కొప్పునూరు ప్రవీణ్‌కే పట్టం

- 7 వార్డు అభ్యర్థికి మద్దతుగా ఎమ్మెల్యే ప్రచారం



**తొలి అక్షరం/షాద్ నగర్, ఫిబ్రవరి 05:** మున్సిపల్ ఎన్నికల వేళ షాద్‌నగర్ 7వ వార్డులో ఎమ్మెల్యే రాక తో రాజకీయం మారిపోయింది. కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి కొప్పునూరు ప్రవీణ్ వైపే ప్రజల మొగ్గు స్పష్టంగా కనిపిస్తోంది. ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పాల్గొనగా, కాలనీ అంతటా కాంగ్రెస్ నినాదాలు మారుమోగాయి.ప్రజలతో ముఖాముఖి సంభాషణలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మాట్లాడుతూడ ప్రతి ఇంటి గుమ్మం దగ్గర వినిపిస్తున్న మాట ఒక్కటే ఈసారి కాంగ్రెస్‌కే ఓటు అని తెలిపారు. గత పదేళ్లుగా అధికారంలో ఉన్న బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి కనపడలేదని విమర్శించారు. కాలనీలు నిర్లక్ష్యానికి గురయ్యాయని, ప్రజలు మౌలిక వసతుల కోసం ఎదురుచూస్తూనే ఉన్నారని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాతే అభివృద్ధి బాట పట్టిందని, కొప్పునూరు ప్రవీణ్‌ను గెలిపిస్తే 7వ వార్డు రూపురేఖలే మారుస్తామని భరోసా ఇచ్చారు.అభ్యర్థి కొప్పునూరు ప్రవీణ్ మాట్లాడుతూడ హామీలు కాదు, చేసిన పనులే మా ప్రచారం అని స్పష్టం చేశారు. కోట్ల రూపాయల వ్యయంతో సీసీ రోడ్లు నిర్మించామని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థను విస్తరించి కాలనీ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపించామని వివరించారు. మంచినీటి కొరతను తొలగించా మని, విద్యుత్ మౌలిక వసతులను మెరుగుపరిచామని తెలిపారు.పార్కులను ఆధునికీకరించి పిల్లలు, వృద్ధులకు ఆహ్లాదకరమైన వాతావరణం కల్పించామని, రేషన్ షాప్, అంగన్వాడీ కేంద్రాల ఏర్పాటు ద్వారా పేదల అవసరాలు తీర్చామని చెప్పారు.ఇప్పటికే కొత్త రోడ్లు, డ్రైనేజీ పనులకు నిధులు మంజూరై పనులు ప్రారంభ దశలో ఉన్నాయని తెలిపారు.ప్రజల ఆశీర్వాదంతో గెలుపొందితే 7వ వార్డును అభివృద్ధికి మోడల్‌గా నిలబెడతామని కొప్పునూరు ప్రవీణ్ ధీమా వ్యక్తం చేశారు.

# బాలల రక్షణే లక్ష్యం..వేధిస్తే జైలు శిక్షే గమ్యం

- ఆకతాయిల ఆటకట్టిస్తాం..బాధితులకు అండగా షీ టీమ్స్
- 'పోక్సో' చట్టంపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలి
- సీఐ రాము ఆధ్వర్యంలో శ్రీ చైతన్య పాఠశాలలో సదస్సు







**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి5:** మహిళలు,బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తించే వారిపై ఉక్కుపాదం మోపుతామని షీ టీమ్, ఎహెచ్టియూ సీఐ రాము హెచ్చరించారు.జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపీఎస్ ఆదేశాల మేరకు గురువారం కొత్తగూడెం శ్రీ చైతన్య పాఠశాలలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు..మహిళల రక్షణ కోసం షీ టీమ్స్ నిరంతరం క్షేత్రస్థాయిలో పనిచేస్తున్నాయి అని అన్నారు.ఎవరైనా సరే మహిళలపై లేదా బాలికలపై అసభ్యకరంగా ప్రవర్తించినా, చట్టపరమైన చర్యలు తప్పవు అని హెచ్చరించారు. ర్యాగింగ్,ఈవ్ టీజింగ్, వెంటపడటం,ఫోన్ ద్వారా వేధింపులు,వాట్సాప్, ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఇబ్బంది పెట్టే మెసేజ్‌లు చేసినా ఉపేక్షించబోం అని ఉద్ఘాటించారు. **పోక్సో చట్టంపై హెచ్చరిక:** 18 ఏళ్ల లోపు వయసున్న పిల్లలపై ఎలాంటి అఘాయిత్యానికి లేదా లైంగిక వేధింపులకు పాల్పడినా పోక్సో చట్టం కింద కఠినమైన శిక్షలు అమలు చేస్తాం.అరాచకాలకు పాల్పడే వారు ఎంతటి వారైనా వదిలిపెట్టే ప్రసక్తే లేదు అని పేర్కొన్నారు. నిర్భయంగా ఫిర్యాదు చేయండి: ఏదైనా ఇబ్బంది ఎదురైనప్పుడు మహిళలు, విద్యార్థినులు భయపడకుండా షీ టీమ్స్ ను సంప్రదిం చాలి అని కోరారు.ఫిర్యాదు చేసిన వారి వివరాలను పూర్తిగా గోప్యంగా ఉంచుతాం అని స్పష్టం చేశారు. మీకు అండగా పోలీసులు,షీ టీమ్స్,భరోసా కేంద్రం, చైల్డ్ హెల్ప్ లైన్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటాయి అని తెలిపారు. **ముఖ్యమైన హెల్ప్ లైన్ నంబర్లు: కొత్తగూడెం షీ టీమ్:** 8712682131 చైల్డ్ హెల్ప్ లైన్ (మిస్సింగ్ చిల్డ్రన్, బాల కార్మికుల కోసం): 1098ఈ సందర్భంగా డ్రగ్స్ వల్ల కలిగే అనర్థాల గురించి కూడా సీఐ విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ వీరన్న, షీ టీమ్ ఎస్సై లక్ష్మణ్,ఏఎస్సై నాగయ్య, ఉపాధ్యాయులు,భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# వేసవి పనుల దృష్ట్యా నేడు విద్యుత్ నిలిపివేత

- ముందస్తు నిర్వహణ పనులు

3 గంటల పాటు విద్యుత్ నిలిపివేత

- బోడుప్పల్ ఏఈ ఎన్.వేణుగోపాల్




**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),ఫిబ్రవరి5:** రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకుని విద్యుత్ లైన్ల పటిష్టతకు చేపడుతున్న 'సమ్మర్ యాక్షన్ ప్లాన్, పీఎంఐ నిర్వహణ పనుల కారణంగా శుక్రవారం (ఫిబ్రవరి 6న) బోడుప్పల్ సబ్-స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు సెక్షన్ ఏఈ ఎన్. వేణుగోపాల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. **ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు:** 11 కేవీ ఆంజనేయ నగర్ ఫీడర్: ద్వారకా నగర్ ఫేజ్-1, ఫేజ్-2, కేశవ్ నగర్,గాయత్రీ నగర్,ఆంజనేయ నగర్, ఉదయ లక్ష్మి నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదు.11 కేవీ సత్తిరెడ్డి కాలనీ ఫీడర్: సత్తిరెడ్డి కాలనీ, సాయి రామ్ నగర్, బృందావన్ కాలనీ, సాయి భవాని నగర్, శ్రీనివాస కాలనీ ప్రాంతాల్లో సరఫరాకు అంతరాయం కలగనుంది. వేసవిలో అంతరాయాలు కలగకుండా ముందస్తుగా చేపడు తున్న ఈ పనులకు వినియోగదారులు సహకరి ంచాలని బోడుప్పల్ ఏఈ ఎన్.వేణుగోపాల్ కోరారు.

